www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్త వేదిక సూర్య

యాదాద్రి భువనగిరి జిల్లాలో విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు యాదాద్రి భువనగిరి, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, బీబీనగర్, యాదగిరిగుట్ట, రాజపేట, బొమ్మలరామారం, గుండాల, సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూర్, రామన్నపేట, ఆలేరు మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 125 | సోమవారం | 03, మార్చి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## పాలమూరు బిడ్డగా ముఖ్యమంత్రినై వచ్చా

### కేటీఆర్‌కు అహంకారం.. కిషన్‌రెడ్డికి కుళ్లు

### రాష్ట్రానికి మంచి చేయాలని మోదీకి ఉన్నా.. కిషన్‌రెడ్డి సైంధవుడిలా అడ్డుపడుతున్నారు

- ఏదైనా వస్తే తన ఖాతాలో వేసుకుంటున్నారు
- రాకపోతే రేవంత్ ఏం చేయలేదంటున్నారు
- ఎయిర్‌పోర్టు తెచ్చింది ఆయనే ఐతే.. మూసీ, ఆర్ఆర్ఆర్, మెట్రోలను అడ్డుకున్నదెవరు?
- కేంద్రం వద్ద ఈడీ, సీబీఐ ఉన్నాయని ఎంత కాలం బెదిరిస్తారు? చావు ఓ సారే వస్తుంది
- కృష్ణాలో ఎక్కువ నీటిని ఏపీకి ఇస్తూ కేసీఆర్ పెట్టిన సంతకం రాష్ట్రానికి యమపాశమైంది
- ఏడాది కాకముందే దిగిపోవాలంటున్నరు.. ఈ పాలమూరు బిడ్డపై పగ ఎందుకు?
- వనపర్తి బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి, రేవంతన్న భరోసా పథకాలు ప్రారంభం



**మహబూబ్‌నగర్, మార్చి 02(వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపై మరోసారి విమర్శలతో విరుచుకుపడ్డారు. కేంద్రం నుంచి నిధులు రాకుండా కిషన్‌రెడ్డి సైంధవ పాత్ర పోషిస్తున్నారని, నిత్యం అసూయతో రగిలిపోతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేత కేటీఆర్‌కు అహంకారం ఉంటే.. కిషన్‌రెడ్డికి కుళ్లు ఉందని అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో పర్యటించిన ముఖ్యమంత్రి రూ.879.80 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన ప్రజాపాలన బహిరంగ సభలో మాట్లాడారు. రాష్ట్రానికి నిధులిచ్చి మంచి చేయాలని ప్రధాని మోదీ చూస్తున్నా.. కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారని తెలిపారు. తాము కేంద్ర మంత్రుల వద్దకు, ప్రధాన మంత్రి వద్దకు పలుమార్లు వెళ్లి ఏదైనా సాధిస్తే.. కిషన్‌రెడ్డి తానే తెచ్చానంటూ ఖాతాలో వేసుకుంటున్నారని విమర్శించారు. వస్తే తన ఖాతాలోకి, రాకపోతే రేవంత్‌రెడ్డిఏమీ చేయడంలేదని ఆరోపించడం ఆయనకు అలవాటుగా మారిందన్నారు. "నేను కష్టపడి మామునూరు ఎయిర్‌పోర్టుకు అనుమతులు తెస్తే.. తానే తెచ్చానని కిషన్‌రెడ్డి చెప్పుకుంటున్నారు. అలా అయితే మూసీ ప్రక్షాళనకు, మెట్రో విస్తరణకు, ఆర్ఆర్ఆర్ ఉత్తర, దక్షిణ భాగాల పనులకు, పాలమూరు-రంగారెడ్డికి నీటి కేటాయింపులు, కాళేశ్వరానికి కేటాయింపులు, సమ్మక్క-పారక్క, సీతారామ సాగర్‌లకు నిధులు రాకుండా అడ్డుపడుతున్నది ఆయనేనని భావించాల్సి వస్తుంది" అని రేవంత్ అన్నారు. తాను కిషన్‌రెడ్డి ఒక సందర్భంలో కలిసి పనిచేశామని, ఆయన కంటే చిన్నవాడిని, జూనియర్‌ను అయిన తాను

మిగతా 2లో..



గంజాయి నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ రాజేష్ చంద్ర

## పంతంగి టోల్ ప్లాజా వద్ద రూ.51 లక్షల విలువైన 102 కిలోల గంజాయి ప్యాకెట్లు పట్టివేత

- అంతర్ రాష్ట్ర డ్రగ్స్ ట్రాన్స్‌పోర్టర్ నకుల్ కైలాస్ గైకావాడ్ అరెస్ట్, మరో ఇద్దరిపై కేసు నమోదు
- కారు, రెండు సెల్ ఫోన్లు, నకిలీ నెంబర్ ప్లేట్లు స్వాధీనం
- డ్రగ్స్ మహమ్మారి నియంత్రణకు సహకరించాలి..
- యాదాద్రి భువనగిరి డిసిపి రాజేష్ చంద్ర




పోలీసులు పట్టుకున్న గంజాయి ప్యాకెట్స్, కారు

**చౌటుప్పల్,మార్చి 02(వార్త వేదిక సూర్య):** డ్రగ్స్ మహమ్మారి నియంత్రణ కోసం ప్రజలు తమ వంతు సహకారం అందించాలని రాచకొండ కమిషనరేట్ పరిధిలోని యాదాద్రి భువనగిరి డిసిపి రాజేష్ చంద్ర కోరారు. పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు చౌటుప్పల్ మండల పరిధిలోని పంతంగి టోల్ ప్లాజా వద్ద ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం వాహనాలను తనిఖీ చేస్తూ 51 ప్యాకెట్లలో 102 కిలోల గంజాయిని మారుతి స్విఫ్ట్ డిజైర్ కారులో అక్రమంగా తరలిస్తున్న విషయాన్ని గుర్తించి పోలీసులు పట్టుకొని నిందితున్ని అదుపులోకి తీసుకున్న సంఘటనపై ఏసీపీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో గంజాయి అక్రమ రవాణా వివరాలను వెల్లడించారు.

డిసిపి తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రలోని బీడు పట్టణానికి చెందిన నకుల్ కైలాస్ గైకావాడ్ గత ఐదు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం అటవీ ప్రాంతం నుండి కారులో

మిగతా 2లో..

## మామునూర్‌కు మాస్టర్ ప్లాన్ రెడీ

- భూసేకరణ పూర్తయిన రెండున్నర ఏళలోగా విమానాశ్రయంలో సేవలు
- ప్రారంభం హైదరాబాద్‌ను ఏరోస్పేస్ హబ్‌గా అభివృద్ధి చేయడమే ప్రధాని
- మోడీ లక్ష్యం రెండు తెలుగు రాష్ట్రాల ప్రగతికి పాటుపడాలని మా
- నాయకుడు చంద్రబాబు నాయుడు ఆదేశించారు విలేకరుల సమావేశంలో
- పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు మామునూరు
- ఎయిర్‌పోర్టుతో మరింత అభివృద్ధి
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి


**హైదరాబాద్, మార్చి 02(వార్త వేదిక సూర్య):** వరంగల్ జిల్లాలోని మామునూర్ ఎయిర్‌పోర్టు పనులు చేపట్టేందుకు అవసరమైన మాస్టర్ ప్లాన్ సిద్ధంగా ఉందని, అయితే రాష్ట్ర ప్రభుత్వం ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అవసరమైన 280 ఎకరాల భూమిని అప్పగించిన రెండున్నరేళ్లలోగా మామునూరు ఎయిర్




పోర్టులో సేవలు ప్రారంభిస్తామని పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఓరుగల్లు విమానాశ్రయాన్ని రూ.500 కోట్ల వ్యయంతో ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా నిర్మాణం చేపడుతుంద ని వెల్లడించారు.

ఎంతో పురాతనమైన మాము నూరు ఎయిర్‌పోర్టు కోసం ఎంతో కాలంగా ఎం దరో పోరాడారని ఇప్పటికి విముక్తి లభించిందని అన్నారు. ఓరుగల్లు నగరానికి విమానాశ్రయం మంజూరై రాష్ట్రంలో రెండో విమానాశ్రయం ఏ ర్పాటు తన హయాంలో జరగడం తనకెంతో సం తోషంగా ఉందని అన్నారు. ఎయిర్‌పోర్టుకు క్లియరెన్స్ రావాలన్నది ఇక్కడి ప్రజల చిరకాల

మిగతా 2లో..



## 5 నుంచి ఇంటర్ పరీక్షలు.. 21 నుంచి టెన్త్ ఎగ్జామ్స్ ఓ వైపు

- అకడమిక్.. మరో వైపు పోటీ పరీక్షలు ఒత్తిడి దూరంగా ఉండాలి
- పోషకాహారం.. సరిపడా నిద్ర అవసరమంటున్న నిపుణులు

**హైదరాబాద్, మార్చి 02(వార్త వేదిక సూర్య):** పరీక్షల కాలం మొదలైంది. విద్యార్థులు తమలోని సత్తా చాటేలా సర్వసన్నద్ధమయ్యేందుకు ఇది అత్యంత కీలక సమయం. ఓ వైపు వార్షిక పరీక్షలు సమీపిస్తుండగా, మరోవైపు ప్రవేశ పరీక్షల తేదీలూ దగ్గరపడుతుండటం విద్యార్థులకు సవాల్‌గా మారుతుంది. ఈ రెండింటినీ సమతుల్యం చేసుకునేలా విద్యార్థులు తమను తాము సమాయత్తం చేసుకోవడంతో పాటు పక్కా ప్రణాళికలతో సన్నద్ధం కావడం అత్యంత అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. మార్కులే ప్రామాణికంగా ఇప్పటికే విద్యార్థులపై ఒత్తిడి మొదలైంది.

మిగతా 2లో..

## నేడు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు

### భారీ బందోబస్తు మధ్య లెక్కింపు

**నల్గొండ బ్యూరో, మార్చి 02(వార్త వేదిక సూర్య):** వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేడు ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుంది. అంతకుముందు ఉదయం7 గంటలకు అభ్యర్థులు వారి ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ ఓపెన్ చేస్తారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోలైన24139 ఓట్లకు గాను,కౌంటింగ్ 25 టేబుల్లను అధికారులు ఏర్పాటు చేశారు.

ఒక్కో టేబుల్‌కు ఒక కౌంటింగ్‌కు సూపర్వైజర్,ఒక మైక్రో అబ్జర్వర్, ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్లు ఉంటారు.అంతేకాకుండా 20 శాతం రిజర్వు సిబ్బందిని ఏర్పాటు చేశారు.మొత్తం150 మంది సిబ్బంది టేబుల్ల పై కౌంటింగ్ కోసం ఉండగా,మరో 200 మంది సిబ్బంది కౌంటింగ్ సమయంలో సహకరించేందుకు ఉంటారని అధికారులు తెలిపారు. మొత్తం350మంది సిబ్బంది ఓట్ల లెక్కింపులో పాల్గొంటారు.250 మంది పోలీస్ సిబ్బంది కౌంటింగ్ విధులు నిర్వహిస్తున్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు 3 దశలలో జరుగుతుంది.

మొదటి దశలో రో-ఆఫీసర్ల ద్వారా బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పేపర్ల అకౌంట్ తో సహా స్ట్రాంగ్ రూమ్ నుండి టేబుల్స్ మీదికి తీసుకురాబడతాయి.రో-ఆఫీసర్లు ప్రతి 5 టేబుళ్లకు కలిపి ఒకరుంటారు. బ్యాలెట్ బాక్స్‌లు స్ట్రాంగ్ రూమ్ నుండి వచ్చిన తర్వాత కౌంటింగ్ స్టాఫ్ బాలెట్ బాక్స్ లను కౌంటింగ్ ఏజెంట్లకు చూయించి వాటికి సీలు ఉన్న సంగతిని నిర్ధారిస్తారు.ఆ తర్వాత ఏజెంట్ల ఎదురుగా సీలు ఓపెన్ చేసి బ్యాలెట్ బాక్స్ లోని బ్యాలెట్ పత్రాలను ట్రేలలో వేయడం జరుగుతుంది.బ్యాలెట్ పత్రాలను ఫారం-16 ద్వారా సరిచూసుకోవడం జరుగుతుంది. బ్యాలెట్ బాక్స్ లోని బ్యాలెట్ పత్రాలు బ్యాలెట్ పేపర్ అకౌంట్ తో ట్యాలి అయిన తర్వాత కౌంటింగ్ ఏజెంట్ల సంతకం తీసుకోవడం జరుగుతుంది.ఆ తర్వాత 25 బ్యాలెట్లు కలిపి




ఒక బండిల్ గా కట్టడం జరుగుతుంది.దాని తర్వాత బండిళ్లుగా కట్టిన బ్యాలెట్ పేపర్లను ఆర్ఓ టేబుల్ వద్ద ఉన్న ట్యాబులేషన్ టీముకు పంపించడం జరుగుతుంది.ట్యాబులేషన్ టీము పరిశీలన అనంతరం బ్యాలెట్ పేపర్లను సరైన విధంగా మిక్స్ చేసేందుకు డ్రం ఇన్చార్జి కు పంపడం జరుగుతుంది.ఈ ప్రక్రియ 8 బ్యాచులు గా జరుగుతుంది. బ్యాచుల్లో ఒక్కో బ్యాచ్ కు 25 చొప్పున 200

పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.రెండవ దశలో ప్రారంభ కౌంటింగ్ ముగిసిన తర్వాత డ్రం ఇన్చార్జ్‌లు

మిగతా 2లో..




## ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత

- కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు..
- ఎన్నికల కౌంటింగ్‌కి 530 మంది అధికారులు,సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు.
- జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

**నల్లగొండ జిల్లా బ్యూరో,మార్చి 2(వార్త వేదిక సూర్య):** వరంగల్- ఖమ్మం- నల్లగొండ శాసన మండలి ఉపాధ్యాయ యం.ఎల్.సి ఎన్నికల కౌంటింగ్‌కు అర్జాల బావి వేర్ హౌస్ గోడౌన్స్ నందు ఏర్పాటు చేసిన ఎన్నికల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికతో పాటు ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత జిల్లా పరిధిలో ఏ చిన్నపాటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా దాదాపు 530 మంది అధికారులు, సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ అన్నారు.

ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని నలుగురు కంటే ఎక్కువగా గుంపులు

మిగతా 2లో..




## ఘనంగా రామచందర్ జన్మదిన వేడుకలు

**చౌటుప్పల్, మార్చి 02(వార్త వేదిక సూర్య):** ఐఎన్టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బోయ రామచందర్ 59వ పుట్టినరోజు వేడుకలను చౌటుప్పల్ లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ, ఐఎన్టియుసి నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సురుకంటి వెంకట్ రెడ్డి,



ఐఎన్టీయూసీ బ్లాక్ అధ్యక్షులు కంచర్ల జంగయ్య, మండల అధ్యక్షులు చామట్ల శ్రీనివాస్, చౌటుప్పల్ టౌన్ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, గుర్రం శ్రీనివాస్, లగ్గోని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిఫెన్స్ మహిళా కళాశాలను యాదాద్రిలోనే కొనసాగించాలి

### బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ



**చౌటుప్పల్, మార్చి 02(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లాకు 2017లో మంజూరైన డిఫెన్స్ సంక్షేమ మహిళా కళాశాలను యాదాద్రి భువనగిరి జిల్లాలోని కొనసాగించాలని బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ డిమాండ్ చేశారు. చౌటుప్పల్ లో ఆదివారం ఆయన మాట్లాడుతూ కళాశాల ప్రస్తుత ప్రిన్సిపల్ ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు లేకపోయినప్పటికీ కళాశాల విద్యార్థులను ఘట్కేసర్ మండలంలోని అంకుషాపురానికి తరలించడం జరిగిందన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు మంజూరు అయిన కళాశాలను పక్క జిల్లాకు ఏ విధంగా తరలిస్తారో సమాధానం చెప్పాలన్నారు. కళాశాలలో కనీస సౌకర్యాలు కల్పించకుండా వసతులు కావాలని అడిగితే విద్యార్థుల పైన కక్ష సాధింపు చర్యలకు పాల్పడమే కాకుండా వారి తల్లిదండ్రులను కూడా విద్యార్థులు కలుసుకోకుండా ప్రిన్సిపల్ కక్ష కట్టి పని చేస్తుందని, జిల్లాకు మంజూరైన డిఫెన్స్ కళాశాలను పక్క జిల్లాకు తరలిస్తే జిల్లా మంత్రి, జిల్లాకు సంబంధించిన ఎంపీలు, ఎమ్మెల్యేలు స్పందించక పోవడం అత్యంత బాధాకరమని, తక్షణమే ప్రజాప్రతినిధులు స్పందించి డిఫెన్స్ కళాశాలను యాదాద్రి భువనగిరి జిల్లాలోనే నడిచే విధంగా ఏర్పాట్లు చేయాలని, సొంత భవనం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఉప్పు కృష్ణ కోరారు.

## ఘనంగా బీమిడి మోహన్ రెడ్డి వర్ధంతి వేడుకలు

**చౌటుప్పల్, మార్చి 02(వార్త వేదిక సూర్య):** తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేసిన భీముడి మోహన్ రెడ్డి ఆకస్మికంగా మరణించడం పార్టీకి తీరనిలోటని టిడిపి మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జి బడుగు లక్ష్మయ్య తెలిపారు. భీమిడి మోహన్ రెడ్డి 28వ వర్ధంతి వేడుకలను ఆదివారం చౌటుప్పల్ పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ మాజీ హోం మంత్రి దివంగత




నేత ఎలిమినేటి మాధవరెడ్డి ప్రధాన అనుచరునిగా మోహన్ రెడ్డి చౌటుప్పల్ పరిసర ప్రాంతాలలో టిడిపి బలోపేతం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేశారన్నారు. మోహన్ రెడ్డి ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని లక్ష్మయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వర్కాల వెంకటేశం, సుంకరి జంగయ్య, గుమ్మడి అంజిరెడ్డి, మారగోని అశోక్, యాట వెంకటేశం, గోవిందాచారి, గోశిక పాండు తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద

## పటిష్టమైన భద్రత

(మొదటి పేజీ తరువాయి)


గుంపులుగా తిరగటం చేయకూడదని తెలిపారు. అదేవిధంగా అభ్యర్థులు, ఏజెంట్లు లెక్కింపునకు హాజరు అయ్యే అధికారులు సెల్ ఫోన్లు, నిషేధిత వస్తువుల అయిన అగ్గిపెట్టెలు, లైటర్, ఇంక్ బాటల్స్, లిక్విడ్, వాటర్ బాటిల్ , పేలుడుకు కారణమయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద విధులకు హాజరయ్యే ప్రధాన ఏజెంట్లు/ కౌంటింగ్ ఏజంట్లు/మీడియా ప్రతినిధులు ఎన్నికల అధికారి జారీచేసిన ఫోటో గుర్తింపు కార్డు తప్పక వెంట ఉంచుకొని తనిఖీలు చేసే పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు. వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా కేటాయించిన పార్కింగ్ స్థలం లోనే వాహనాలు పార్క్ చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు.

### పంతంగి టోల్ ప్లాజా వద్ద రూ.51 లక్షల విలువైన

# 102 కిలోల గంజాయి ప్యాకెట్లు పట్టివేత

(మొదటి పేజీ తరువాయి)

గంజాయిని అక్రమంగా మహారాష్ట్రకు తరలించి అమ్మేవాడని, మొదట్లో ప్రమోద్, సచిన్ మన వ్యక్తులతో కలిసి వ్యాపారం చేసేవాడని, వారితో విభేదాలు రావడంతో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సేటు అనే వ్యక్తితో కలిసి వ్యాపారం కొనసాగిస్తున్నాడని, అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారాం జిల్లా నర్సీపట్నం గ్రామానికి చెందిన వీరబాబు ద్వారా గంజాయిని కొనుగోలు చేసి కారులో నెంబర్ ప్లేట్లు మారుస్తూ మహారాష్ట్రకు వెళ్లి అమ్మేవాడన్నారు. గంజాయి వ్యాపారంలో భాగంగా ఈనెల 1వ తేదీన ఆంధ్ర ప్రాంతంలోని అనకాపల్లి జిల్లా కన్నూరు గ్రామానికి వెల్లగా ముందుగా చేసుకున్న ఒప్పందం మేరకు వీరబాబు102 కిలోల గంజాయిని 51 ప్యాకెట్లుగా తయారుచేసి పెట్టగా వాటిని కైలాస్ గైకావాడ్ తన మారుతి షిఫ్ట్ డిజైర్ కారు డిక్కీలో పెట్టుకొని విజయవాడ, సూర్యాపేట, నార్కట్ పల్లి, చౌటుప్పల్, హైదరాబాద్, మహారాష్ట్రకు వెళుతుండగా చౌటుప్పల్ మండలంలోని పంతంగి టోల్ ప్లాజా వద్ద ముందుగా అందిన నమ్మదగిన సమాచారం మేరకు ఏసీబీ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ జి మన్మథ కుమార్, ఎస్సైలు కనుకటి యాదగిరి, ఎస్ కృష్ణ మల్, పోచంపల్లి ఎస్సై ఎల్



భాస్కర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కానిస్టేబుల్ లు సందీప్, భరద్వాజ్, హెచ్ జి పాపయ్య తదితరులు కలిసి గంజాయిని అక్రమ రవాణా చేస్తున్న కారును పట్టుకొని నిందితుడు కైలాస్ గైకావాడ్ ను అదుపులోకి తీసుకోవడంతో పాటు గంజాయిని, కారును, నకిలీ నెంబర్ ప్లేట్లను, రెండు సెల్ ఫోన్ లను, రెండు వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లుగా డిసిపి రాజేష్ చంద్ర తెలిపారు.



నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచడం జరిగిందని, సేటు, వీరబాబు లపై కేసులను నమోదు చేయడం జరిగిందని డిసిపి తెలిపారు. కారులో అక్రమ రవాణా చేస్తున్న గంజాయిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఏసీపీ, ఇన్స్పెక్టర్, ఎస్ఐలను, సిబ్బందిని డీసీపీ రాజేష్ చంద్ర అభినందించారు. ప్రోత్సాహకంగా వారికి నగదు పారితోషకాలను అందజేశారు.

## నేడు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కో టేబుల్‌కు వెయ్యి బ్యాలెట్ పత్రాలను కౌంటింగ్ కోసం పంపిస్తారు.మొదటి రౌండులో ప్రాధాన్యత ఓట్లు మాత్రం అభ్యర్థుల వారిగా లెక్కించడం జరుగుతుంది.ఈ రౌండ్ లోనే చెల్లిన,చెల్లని ఓట్లను లెక్కించడం జరుగుతుంది. మొదటి విడత ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత 25 బండళ్ళుగా అభ్యర్థుల వారీగా కట్టడం జరుగుతుంది.అనంతరం ఈ బండిళ్లను మరోసారి ట్యాబులేషన్ టీముకు పరిశీలన నిమిత్తం పంపడం జరుగుతుంది.

టేబుల్ వారీగా బ్యాలెట్ పత్రాలను పరిశీలించిన మీదట పీజియన్ హోల్ ఇన్చార్జిలకు పంపడం జరుగుతుంది. పీజియన్ హోల్ ఇన్చార్జీలు అభ్యర్థి వారిగా బ్యాలెట్ పత్రాలను 25 టేబుళ్లు స్వీకరించడం జరుగుతుంది.అన్ని టేబుల్లకు అభ్యర్థుల వారిగా బ్యాలెట్ పత్రాలు వచ్చిన తర్వాత




పిజన్ హోల్ ఇన్చార్జిలు బ్యాలెట్ పత్రాలను సంబంధిత అభ్యర్థుల మెయిన్ పార్సిల్ కవర్లో పెట్టడం జరుగుతుంది. చెల్లని ఓట్లు అన్నింటిని ప్రత్యేక కవర్లో ఏర్పాటు చేస్తారు.

## పాలమూరు బిడ్డగా ముఖ్యమంత్రినై వచ్చా

(మొదటి పేజీ తరువాయి)

ఎదగడం ఓర్వలేక అసూయతో రగిలిపోతున్నారని ఆరోపించారు.

### ఆ ఇద్దరు చిల్లిగవ్వ కూడా తేలేదు..

తాను ఈ 14 నెలల కాలంలో 55,163 మందికి ఉద్యోగాలు ఇచ్చానని, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోదీ 12 ఏళ్లలో 24 కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణలో కేవలం కిషన్‌రెడ్డికి, బండి సంజయ్‌కు మాత్రమే ఉద్యోగాలు వచ్చాయన్నారు. వీరిద్దరు కేంద్రం నుంచి చిల్లిగవ్వ తేలేదన్నారు. హైదరాబాద్ అభివృద్ధిపై సమీక్ష కోసం కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ రాకుండా రెండుసార్లు కిషన్‌రెడ్డి అడ్డుపడ్డారని, ఆయన వస్తే సమీక్షకు రాలేదన్నారు. ఈటల రాజేందర్ వచ్చి మేడ్చల్ వరకు మెట్రోను విస్తరించాలని కోరారని తెలిపారు. కేంద్రం దగ్గర




ఉన్న సీబీఐ, ఈడీతో ఎంతకాలం బెదిరిస్తారని ప్రశ్నించారు. చావు ఒక్కసారే వస్తుందని వ్యాఖ్యానించారు.

వచ్చే పార్లమెంట్ సమావేశాలకు ముందు కిషన్‌రెడ్డి సమీక్ష పెడితే తెలంగాణ ఎంపీలంతా వచ్చి ప్రతిపాదనలు ఇస్తారని, వాటి ప్రకారం నిధులు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. కృష్ణానదిలో 811 టీఎంసీల నీటిలో ఏపీకి 512 టీఎంసీల కేటాయింపును సమర్థిస్తూ కేసీఆర్ పెట్టిన సంతకం తెలంగాణకు యమపాశమైందని అన్నారు. ఆనాడు పోతిరెడ్డిపాడు పొక్క పెంచుకోవడానికి తండ్రి వైఎస్ఆర్‌కు, స్వరాష్ట్రం ఏర్పడ్డాక రాయలసీమ లిఫ్టుకు పునాది వేసి కొడుకు జగన్‌కు కేసీఆర్ సాయం చేశారని ఆరోపించారు. పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.2 లక్షల కోట్లు ఖర్చు చేసిన కేసీఆర్.. కాంగ్రెస్ హయాంలో 32 కిమీలు పూర్తయిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను వదిలేశారని మండిపడ్డారు. రోజా ఇంటికి వెళ్లి రొయ్యల పులుసు తిని.. రాయలసీమను రతనాల సీమ చేస్తానని చెప్పి లిఫ్టుకు కర్త, కర్మ, క్రియగా మారారని ధ్వజమెత్తారు. పాలమూరు బిడ్డ సీఎం అయితే ఓర్వలేక ఏడాది కాకముందే దిగిపోవాలంటున్నారని రేవంత్‌రెడ్డి అన్నారు.

### మనఃసాక్షితో చూడండి...

ప్రభుత్వం చేస్తున్న, చేసిన పనులను బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు మనఃసాక్షితో చూడాలని సీఎం రేవంత్ అన్నారు. 25.50 లక్షల మందికి రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, కేసీఆర్ ఎగవేసిన రైతుబంధు సాయం రూ.7,627 కోట్లు ఇచ్చామని, కోతలు లేకుండా విద్యుత్తు అందిస్తున్నామని చెప్పారు.

అలాగే 50 లక్షల మందికి 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు ఇస్తున్నామని వివరించారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎస్సీ సబ్‌ప్లాన్, బీసీ కార్పొరేషన్, ట్రైబల్ కార్పొరేషన్, మైనారిటీ కార్పొరేషన్‌లను పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా వివిధ కార్పొరేషన్ల కింద స్వయం ఉపాధి పథకాలకు రూ.6 వేల కోట్లు అందజేస్తామని చెప్పారు.

### 31లోపు రైతు భరోసా

కేటీఆర్, హరీశ్‌రావు సంస్కారహీనంగా మాట్లాడుతున్నారని, గడీని దాటి బయటకు రాలేని కేసీఆర్ వీరిద్దరితో మాట్లాడిస్తున్నారని భట్టివిక్రమార్క మండిపడ్డారు. రెండో విడత రైతు భరోసా మార్చి 31లోపు జమ చేస్తామని అన్నారు. కాగా, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పదేళ్లు నిర్లక్ష్యం చేసి.. అనుకోని ప్రమాదం జరిగితే బీఆర్ఎస్ నేతలు ఇంగితజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.

### మహిళా శక్తి, రేవంతన్న భరోసా

ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి, రేవంతన్న భరోసా పథకాలను సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ ద్వారా 50 మంది ముస్లింమహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ పథకం కింద రాష్ట్రంలో రూ.36.64 కోట్లతో 42 వేల 230 మందికి మైనారిటీ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్‌లు ఇవ్వనున్నట్లు తెలిపారు.

## మామునూర్‌కు మాస్టర్ ప్లాన్ రెడీ

(మొదటి పేజీ తరువాయి)

వాంఛ అని, అది తన హయాంలో జరగడం ఆనందంగా ఉందని తెలిపారు. హైదరా బాద్‌లోని కవాడిగూడలో ఉన్న కేంద్ర ప్రభుత్వ కార్యాల యాల సముదాయం (సిజిఓ టర్స్)లోని పిఐబి కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేక రుల సమావేశంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డితో కలిసి రామ్మోహన్‌నాయుడు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ సాధారణంగా ఎయిర్‌పోర్టు నిర్మాణం జరగాలంటే దాని విస్తీర్ణం బట్టి కనీసం మూడేళ్ళు పడుతుందని, అయితే రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని వెంటనే సేకరించి ఇస్తే రెండున్నర సంవత్సరాల్లోనే మామునూరు విమానాశ్రయం పూర్తి చేస్తామని వివరించారు.

ారిత్రక నగరం ఓరుగల్లుకు విమానాశ్రయ సేవలు పునరుద్ధరణ జరగాలని తనతో పాటు ఎంతో మంది ఆశించారని, అయితే గత పాలకుల భూ కేటాయింపులో నిర్లక్షం చేయడం వల్ల ఆలస్యం అయ్యిందని అన్నారు. గత ఏడాది నవంబర్‌లో తెలంగాణ ప్రభుత్వం భూ సేకరణ ద్వారా 280 ఎకరాల భూమిని ఇస్తామని జివో జారీ చేయడం ద్వారా ఈ ప్రక్రియ ముందుకెళ్లిందని తెలిపారు. మామునూరు విమానాశ్రయంలో ఇప్పుడు ఉన్న రన్‌వే విమానాలు నడిపేందుకు పనికి రాదని, డొమెస్టిక్ విమానాల రాకపోకలకు కూడా సరిపోదని అన్నారు. ఇందుకు అనుగుణంగా 2,800 మీటర్ల రన్‌వే అవసరమని, ఇప్పుడు ఉన్న భూమికి అదనంగా 280 ఎకరాలు భూసేకరణ అవసరమని కేంద్రం నుంచి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేస్తే విమానాశ్రయం పనులు వేగవంతమవుతాయని వివరించారు.



## బ్రహ్మోత్సవాలకి బంగారు పూసిన గరుడ, శేష వాహనాల బహుకరణ

### దేవస్థానానికి అందజేత

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 2(వార్త వేదిక సూర్య):** వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా అలంకార సేవలలో గరుడ మరియు శేష వాహనాలపై వీధుల్లో ఉరేగించే వాహనములకు శ్రీ సాయి పల్లవి కన్స్ట్రక్షన్ వారు మరియు గార్లపాటి రామలింగేశ్వరి- యాదయ్య మరియు కుటుంబ



సభ్యులు 12 లక్షల రూపాయల వ్యయంతో బంగారు తాపడం స్వామికి బహుకరించారు. ఈ బంగారు వాహనములను బ్రహ్మోత్సవాల్లో అలంకార శేవలకు వినియోగిస్తారు.

అదేవిధంగా అనురాధ టింబర్ డిపో హైదరాబాద్ వారు నూతనంగా బర్మా టేక్‌తో శ్రీ స్వామివారి సేవ పీఠాన్ని సుమారు నాలుగు లక్షల వ్యయంతో తయారు గావించి దేవస్థానానికి బహూకరించారు. ఈ వార్షిక బ్రహ్మోత్సవాల్లో నూతన సేవ పీఠపై బంగారు వాహనాలు అలంకారం గావించి ప్రప్రధామంగా బ్రహ్మోత్సవాల్లో ఊరేగింపు నిర్వహిస్తారు.

## 5 నుంచి ఇంటర్ పరీక్షలు.. 21 నుంచి టెన్త్ ఎగ్జామ్స్ ఓ వైపు

(మొదటి పేజీ తరువాయి)

పది, ఇంటర్ విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారు. అధికారులు, పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసే దిశగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ముగియగా, ఈ నెల 5 వరకు వార్షిక పరీక్షలు జరగనున్నాయి. ఈ నెల 21 నుంచి పదో తరగతి పరీక్షలు జరుగనున్నాయి. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై ఇప్పటికే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులతో సమీక్ష నిర్వహించారు. 9,96,971 మంది విద్యార్థులు హాజరయ్యే ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ పరీక్షల కోసం 1,532 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

### ఇంటర్‌తో పాటు పోటీ పరీక్షలకు సన్నద్ధం

ఇంటర్మీడియేట్ ద్వితీయ సంవత్సరం చదివే సైన్స్ గ్రూప్‌లకు చెందిన విద్యార్థులు వార్షిక పరీక్షలతో పాటు జెఇఇ మెయిన్, అడ్వాన్స్డ్, నీట్‌తో పాటు ఎప్‌సెట్, ప్రైవేట్ ఇంజనీరింగ్ పోటీ పరీక్షలకు హాజరవుతుంటారు. ఈ విద్యార్థులు ఒక వైపు అకడమిక్ చదువులు కొనసాగిస్తూనే మరో వైపు కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌కు సిద్ధం కావాల్సి ఉంటుంది. ఇప్పటికే తొలి జెఇఇ మెయిన్ పూర్తి కాగా, ఏప్రిల్‌లో 1 నుంచి 8 వరకు రెండో విడత జెఇఇ మెయిన్ జరగనుంది. బైపిసి విద్యార్థులు నీట్‌తో పాటు ఎప్‌సెట్‌కు సన్నద్ధమవుతుంటారు. మే 4వ తేదీన నీట్ పరీక్ష జరగనుంది. అయితే వార్షిక పరీక్షలకు సన్నద్ధమవుతునే పోటీ పరీక్షలకు సిద్ధం కావాల్సి ఉంటుంది. ఇందుకోసం పక్కా ప్రణాళికతో రెండింటీని సమతుల్యం చేసుకుంటూ సిద్ధం కావాలని నిపుణులు చెబుతున్నారు. ఉన్నత విద్యకు సంబంధించి వివిధ కోర్సుల్లో ప్రవేశాల కోసం మే, జూన్ నెలల్లో పలు పరీక్షలు జరగనున్నాయి. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాలకు, మే 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. అదే విధంగా జూన్ 6న లాసెట్, మే 12న ఇసెట్, జూన్ 8,9 తేదీలలో ఐసెట్, జూన్ 16 నుంచి 19 వరకు పిజిఇసెట్ పరీక్షలు జరుగనున్నాయి.

www.vaarthavedhikasurya.com వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# అంగరంగ వైభవంగా పార్వతీ పరమేశ్వర కల్యాణమహోత్సవం

### వైభవంగా బండ్ల ఊరేగింపు
### గురుపాదగుట్ట శివాలయంలో ప్రత్యేక పూజలు
### హాజరైన ఎమ్మెల్యే సంజీవరెడ్డి


**పెద్దశంకరంపేట,మార్చి 2(వార్త వేదిక సూర్య):** పెద్దశంకరంపేట పట్టణం శివారులో కట్టమైసమ్మ గురుపాదగుట్ట శివాలయం ఆవరణలో వేదబ్రాహ్మణ పండితుల మంత్రోచ్చరణలతో మరోవైపు మంగళవాయిద్యాల చప్పుళ్లతో పార్వతీ పరమేశ్వర కల్యాణం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవం ఆలయకమిటీ అధ్యక్షులు గుజ్జరి కనకరాజు కన్నుల పండువగా నిర్వహించారు. పలువురు గ్రామ పెద్దలు స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కల్యాణోత్సవ మండపాన్ని రకరకాల పూలతో, అరటి మట్టెలతో అందంగా అలంక రించారు. పార్వతీ, పరమేశ్వరుడి ఉత్సవ విగ్రహాలకు వేద బ్రాహ్మణంచే కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. వేదబ్రాహ్మణులు శివపార్వతుల కళ్యాణ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో తరళివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు. అభిషేకాలు నిర్వహించారు. ఆయా గృహాలనుంచి బక్తులు తరళివచ్చి



స్వామివారికి నైవేద్యాలు, ఓడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నాడు. ఇక్కడ శివపార్వతుల కల్యాణం నిర్వహించడంతో పట్టణంలోని ఆయా గ్రామాల నుంచి భక్తులు. మహిళలు పెద్ద ఎత్తున వచ్చారు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

### వైభవంగా బండ్ల ఊరేగింపు

గురుపాదగుట్ట శివాలయం జాతర ఉత్సవాల్లో భాగంగా ఎడ్లబండ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు శివాలయం చుట్టూ ఐదు ప్రదక్షిణల బండ్ల ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావడంతో దేవాలయ ప్రాంగణం



భక్తులతో కిటకటలాడింది. ఈ సందర్భంగా ఎడ బండ్లకు వివిధ రకాల చీరలతో, రంగు రంగుల కాగితాలతో దేవతామూర్తుల క్యాలెండర్లను ఎడ్లబండ్లపై అతికించి అందంగా అలంకరించారు. ఉదయం వేద బ్రాహ్మణులు ప్రత్యేక పూజలు, అభిషేరాలు నిర్వహించారు. పేట ప్రజలు శివాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ అధ్యక్షులు గుజ్జరి కనకరాజు అన్నదానం, మంచినీటి వసతి ఏర్పాటు చేశారు.

హాజరైన ఎమ్మెల్యే సంజీవరెడ్డి కళ్యాణ మహోత్సవానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

**25 ఏండ్ల తర్వాత ఒకే వేదికపై స్నేహితులు...ఉపాధ్యాయులు..**

**జోగిపేట, మార్చి 2(వార్త వేదిక సూర్య):** జోగిపేటలో చదువుకున్న వారంతా 25 ఏండ్ల తర్వాత ఒకేచోట కలుసుకున్నారు. అప్పట్లో జరిగిన చిలిపి పనులను గుర్తు చేసుకొని సరదా గా గడిపారు. జోగిపేట లోని స్వామి వివేకానంద పాఠశాలలో 1999 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సంగారెడ్డిలోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగింది. 25 ఏండ్ల తర్వాత ఎక్కడెక్కడో ఉన్న వారంతా ఒక్కటయ్యారు. ఆ రోజుల్లో వారి మధ్య జరిగిన చిలిపి సంఘటనలను గుర్తు చేసుకుంటూ సరదాగా గడిపారు.

ఈ సందర్భంగా వారికి చదువు చెప్పిన గురువులను తమ సమావేశానికి ఆహ్వానించి ఆనాటి సంఘటనలను గుర్తు చేశారు. అనంతరం గురువులను గౌరవంగా పుష్పగుచ్చాలు అందజేసి, శాలువతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల తర్వాత విద్యార్థులంతా కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రధాన ఉపాధ్యాయులు ప్రభాకర్ గౌడ్




ఉపాధ్యాయ బృందాన్ని విద్యార్థులు ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ గౌడ్, దయాకర్ గౌడ్, కృష్ణ, పద్మ రాణి, రాజా గౌడ్, చారి, మల్లికార్జున్ గౌడ్, సురేష్, సిద్దేశ్వర్, పూర్వ విద్యార్థులు రాకేష్, రాజేష్, సర్వేశ్వర్, సంతోష్, సందీప్, రాజు, సర్వేశ్వర్, జావేద్, రమేష్, సుమలత, చండీ ప్రసన్న, రమ్య జ్యోతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు

# స్వీయ ఆరోగ్య సంరక్షణకు మనమే పూనుకోవాలి

### - రాజారాం, భోగాల శ్రీనివాస్, ప్రేమ్ కుమార్‌లు

**గండిపేట్,మార్చి 2(వార్త వేదిక సూర్య):** స్వీయ ఆరోగ్య సంరక్షణకు మనమే పూనుకోవాలని రాజారాం, భోగాల శ్రీనివాస్, తలారి ప్రేమ్ కుమార్ లు అన్నారు. ఆదివారం గంధంగూడలో ఆదిత్య క్లినిక్ ఆధ్వర్యంలో రాజారామ్, భోగాల శ్రీనివాస్, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు ఉచిత వైద్య శిభిరాలలో తమ ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి






మల్లేష్ ముదిరాజు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు రాందాస్ ముదిరాజ్ ,కార్పొరేటర్ సాగర్ గౌడ్, సురేష్ గౌడ్, లక్ష్మణ్,శ్రీనివాస్ ముదిరాజ్, గణేష్, పలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలు నాణ్యమైన విద్యను అందించాలి

### - ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

**గండిపేట్,మార్చి 2(వార్త వేదిక సూర్య):** ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆనంద్ నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన లిటిల్ లీడర్స్ స్కూల్ ను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. విద్య అనేది ప్రతి ఒక్కరికి తప్పనిసరి అని,



నాణ్యమైన విద్య అందజేయాలని నిర్వహకురాలు పల్లవి దత్తకు ఎమ్మెల్యే సూచించారు.

ఈ సందర్భంగా ఆమెకు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాందాస్ ముధిరాజ్, మాజీ కార్పొరేటర్లు, సాగర్ గౌడ్, శ్రీనాథ్ రెడ్డి, పద్మావతి పాపయ్య యాదవ్, నిఖిల సంగారెడ్డి, సురేష్ గౌడ్,ఆల్ కాలనీ ఫెడరేషన్ సభ్యులు నరేందర్ బాబు, నదీమ్, వినయ్ రెడ్డి, అశోక్, మహేష్, శ్రీనివాస్, పరిమళ రాజ్ తో సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నెక్నాంపూర్ చెరువును సందర్శించిన మాజీ వైస్ చైర్మెన్ కొండకళ్ల నరేందర్ రెడ్డి

**గండిపేట్, మార్చి 2(వార్త వేదిక సూర్య):** మణికొండ మున్సిపాలిటీలోని నెక్నాంపూర్ చెరువులో పేరుకుపోయిన గుర్రపుడెక్కను తొలగించాలని మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మెన్ కొండకళ్ల నరేందర్ రెడ్డి అన్నారు.

ఆదివారం మున్సిపాలిటీ పరిధిలో నెక్నాంపూర్ చెరువును ఆయన స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం కే.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. స్థాని కంగా చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను పరిశీలించా మన్నారు. గత కొన్ని రోజులుగా గుర్రపు డెక్క పేరుకుపోయి స్థాని కంగా దోమలు తీవ్రమయ్యాయన్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని, సత్వరమే పరిష్కారానికి చొరవ చూపాలని కమిషనర్ ను ఆయన కోరారు. ఈ మేరకు కమిషనర్ స్పందించి



త్వరగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ స్వామి, శంకర్ సింగ్, వేణు, రాజేష్, రవికాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా డిసిబెల్ డాష్ రన్

### వినికిడి సమస్యలపై అవగాహన పరుగు

**హైదరాబాద్, మార్చి 02(వార్త వేదిక సూర్య):** డెసిబెల్ డ్యాష్ 2025 – ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా మౌర్య ఫౌండేషన్, మైక్రో కేర్ ఈఎన్ టీ ఆస్పత్రి వారి నేతృత్వంలోని హియరింగ్ అవేర్‌నెస్, కేర్ కోసం గ్లోబల్ మూవ్‌మెంట్ డిసిబుల్ డాష్ 2k, 5k, 10k వర్చువల్ రన్‌ను గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేన రెడ్డి, డా.ప్రకాష్ కలిసి జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా డా. ప్రకాష్ మాట్లాడుతూ.. డెసిబెల్ డాష్ కేవలం పరుగు మాత్రమే కాదు–ఇది వినికిడి ఆరోగ్యం గురించి అవగాహన పెంచడానికి, వినికిడి సవాళ్లతో జీవిస్తున్న వారికి




మద్దతునిచ్చే శక్తివంతమైన ఉద్యమం అన్నారు. తమ జూబ్లీ హిల్స్ & కేపిహెచ్బి బ్రాంచ్‌లలో ఉన్న మైక్రోకేర్ ENT సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌లో మార్చి 3 నుంచి మార్చి 10 వరకు ఉచిత ఇయర్



స్క్రీనింగ్ చెక్ అప్ చేయబడు తుంది తెలిపారు. ఈ రన్ విభిన్నమైన వ్యక్తులను సంస్థలను ఏకం చేస్తుందన్నారు. అనంతరం డా. అశ్విని అమరేశ్వర్ మాట్లాడారు. వినికిడి ఆరోగ్యం గురించి ప్రపంచవ్యాప్త అవగాహనను పెంపొందించడం, ముందస్తుగా గుర్తించడాన్ని ప్రోత్సహించడం, వినికిడి లోపాలతో ఉన్న వ్యక్తులను కలుపుకొని ఆకర్షణీయమైన కార్యక్రమం ద్వారా మద్దతు ఇవ్వడం తమ లక్ష్యమని తెలిపారు.




## నేడు జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక

**గండిపేట్,మార్చి 2(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీని సోమవారం ఎన్నుకోవడం జరుగుతుందని అధ్యక్షులు పచ్చ నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం, కోశాధికారి రగడంపల్లి శ్రావణ్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ.. సోమవారం సాయంత్రం 5 గంటలకు ఉప్పర్‌పల్లిలో సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మేరకు సర్కిల్ లో గల అన్ని దళిత సంఘాల నాయకులు వచ్చి నూతన కమిటీ ఏర్పాటుకు సహకరించాలని కోరారు.

## విజయ గణపతి దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కార్తీక్ రెడ్డి

**గండిపేట్, మార్చి 2(వార్త వేదిక సూర్య):** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సన్ సిటీ శ్రీ విజయ గణపతి ఆశీస్సులతో ప్రజలందరిపై ఉండి అందరూ సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆలయ 17 వ వార్షికోత్సవ వేడుకల్లో



ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు నాగరాజు, రాముడు యాదవ్, దేవాలయ కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విజయ గణపతి దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

**గండిపేట్, మార్చి 2(వార్త వేదిక సూర్య):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సన్ సిటీ శ్రీ విజయ గణపతి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఆలయంలో నిర్వహిస్తున్న వార్షికోత్సవంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ముఖ్య



అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లడుతూ.. విజయ గణపతి ఆలయం వార్షికోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు రాందాస్ ముదిరాజ్,మాజీ కార్పొరేటర్లు సాగర్ గౌడ్,శ్రీనాథ్ రెడ్డి, సురేష్ గౌడ్,స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు బౌద్ధనగర్ డివిజన్‌లోని కళ్యాణిలక్ష్మి షాది ముబరాక్ చెక్కులు పంపిణీ

**సికింద్రాబాద్, మార్చి 2(వార్త వేదిక సూర్య):** బౌద్ధనగర్ డివిజన్ వార్డ్ ఆఫీస్ కమ్యూనిటీ హాల్ లోని సోమవారం ఉదయం 10:30 గంటలకు కళ్యాణి లక్ష్మి షాది ముబరాక్ చెక్కులు పంపిణీ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ రానున్నారు. కావున ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు మహిళలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలియజేశారు?



## తీన్మార్ మల్లన్న సస్పెన్షన్ ఎత్తివేయాలి

**మోత్కూరు మార్చి 2 (వార్త వేదిక సూర్య):** బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ( చింతపండు నవీన్) సస్పెన్షన్ ను చేయడం ఎంతరవరకు సమంజసమని బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య ప్రశ్నించారు. ఆదివారం నాడు విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు జరుగుతున్న అన్యాయంపై పార్టీలో ప్ ప్రశిస్తున్న తరుణంలో మల్లన్నపై సస్పెన్షన్ చేశారని..అదే రీతిలో గతంలో అగ్రకులాల నాయకులు పీసీసీ అధ్యక్షులపై, ముఖ్యమంత్రి పై ఎన్నో రకాలుగా మాట్లాడారని వారికి లేని సస్పెన్షన్ ను మల్లన్నపై ఎందుకు చేశారని అన్నారు.ఇప్పటికైనా పీసీసీ అధ్యక్షుడు మల్లన్న సస్పెన్షన్ ఎత్తివెతపై పునరాలోచించాలని కోరారు.



# ఎండిన పంటకు ఎకరానికి 30 వేల నష్ట పరిహారం అందివ్వాలి

### రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి



**రామన్నపేట,మార్చి 2(వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండలంలో భూగర్భ జలాలు అడగంటి ఎండిపోయిన వరి పంటను ప్రభుత్వ యంతంగం, వ్యవసాయ అధికారులు పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేసి ఎకరాకు 30 వేల రూపాయలు అందించి ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం జనంపల్లి గ్రామంలో రైతు సంఘం నాయకులతో కలిసి నీరందక ఎండిన రైతు పండుగ రాజమల్లు వరి పంటను పరిశీలించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ రామన్నపేట మండలంలో 28000 ఎకరాల వరి పంట వేస్తే ఇప్పటికి 800 ఎకరాల వరి పంటకు నీరందక ఎండిపోయాయని అన్నారు.సిరిపురం, వెల్లంకి, సర్నెనిగూడెం, కొమ్మాయిగూడెం, రామన్నపేట, జనంపల్లి, పిల్లిగూడెం గ్రామాల్లో ఇప్పటికే పంటలు ఎండుతున్నాయాన్నారు. వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే ఇంకా 10 రోజుల్లో ఎండలు ముదిరితే ఇంకా రైతులు నష్టపోయేది ప్రమాదం ఉందన్నారు.ప్రతీ ఎకరాకు రైతుకు పెట్టుబడి 30వేల రూపాయల వరకు వస్తుందని అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు.

వెంటనే అధికారులు పంట నష్టం అంచనా వేసి నివేదిక ప్రభుత్వానికి పంపించి ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బల్గురి అంజయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి బోయిని ఆనంద్, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంతు,గొరిగే సోములు, మేడి వృద్వి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- విద్య నేర్పిన గురువులను సన్మానించిన విద్యార్థులు
- పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆత్మీయ పలకరింపులు





**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 2(వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్, తంగడపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 2005-2006 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు విద్య నేర్పిన గురువులు మల్లీశ్వరి, ఆంజనేయులు, బిక్కు, పార్థసారథి, శివజ్యోతి, వెంకట ముత్యాలు, ప్రభాకర్, విజయలను విద్యార్థులందరూ ఘనంగా సత్కరించారు. అప్పటి విద్యాబుద్ధులు నేర్పిన నర్మద అనే ఉపాధ్యాయురాలు అకాల మరణం చెందడంతో విద్యార్థులు వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కొద్ది సమయం మౌనం పాటించారు. అనంతరం ఒకరికొకరు సంబరంలో ఆత్మీయంగా పలకరించుకుని, వారి బాగోగులు, స్థితిగతులు, గురువులతో కలిసి ఎవరెవరు ఎక్కడెక్కడ స్థిరపడ్డారో అన్ని విషయాలు చర్చించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు లింగంపల్లి కవిత, రేవెల్లి అనురాధ, కోమిరెల్లి కవిత, కొనిరెడ్డి విజయ, సుర్వి శ్రీనివాస్, వెంకట కృష్ణ, వెంకన్న, తానీషా, సైదులు, రమేష్, రాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన "యాదగిరుడి" బ్రహ్మోత్సవాలు



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 2(వార్త వేదిక సూర్య):** బ్రహ్మోత్సవములలో భాగంగా ఆదివారం ఉదయం 08:00 గంటలకు శ్రీ స్వామి వారి ఆలయములో నిత్యారాధనలు, అగ్ని ప్రతిష్ఠ మరియు తదుపరి ధ్వజారోహణం కార్యక్రమములు శ్రీపాంచరాత్ర ఆగమ శాస్త్రానుసారముగా ప్రధానార్చకులు ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేద పండితులు, అర్చక బృందము, పారాయణీకులు ఈ వేడుకలను అత్యంత వైభవముగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి, కార్యనిర్వహణాధికారి ఎ.భాస్కర రావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధి కారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొని దర్శించుకున్నారు.

నూతన తెల్ల వస్త్రముపై గరుడున్ని చిత్రించి 27 విధములైన ఉపచారములతో పూజాధికాలు నిర్వహించి గరుడగద్యం, విష్ణు గద్యాధులు, గీత తాళ లయాత్మకముగా పఠిస్తూ ధ్వజ స్థంబముపై ధ్వజపటమును అలంకరించెదరు. గరుడమూర్తికి ముద్దాన్నాన్ని నివేదిస్తారు. సంతానాన్ని పొందని స్త్రీలు ఈ ముద్దన్న ప్రసాదమును స్వీకరించిన సత్ సంతానము కలుగునని ఆర్యోక్తి. ధ్వజపటమును ధ్వజ స్థంభమునకు అలంకరించి సకల దేవకోటిని, ప్రాణికోటిని బ్రహ్మోత్సవములకు ఆహ్వానించు ప్రక్రియే ఈ ధ్వజారోహణము.

స్వామి వారికి సాయంత్రం కాజంలో నిత్యారాధనల అనంతరము భేరీపూజ, దేవతాహ్వానము, హవనము ప్రారంభింపబడును. ఈ వేడుకలను ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, అర్చకబృందం, పారాయణీకులు నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ అధికారులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

### ఉచిత వైద్యశిబిరం

బ్రహ్మోత్సవాలలో భాగంగా నీలిమ హాస్పిటల్, ఘట్కేసర్, హైద్రాబాద్ వారిచే కొండ పైన ప్రధాన కార్యాలయము ఎదురుగా ఈ నెల 01 నుండి 11వరకు ప్రతి రోజు ఉదయం గం.10-00ల నుండి మధ్యాహ్నం గం.2-00ల వరకు ఉచిత వైద్యశిబిరము నిర్వహిస్తున్నారని ఒక ప్రకటనలో తెలిపారు.

### శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో

# నేడు అన్నదానం



**మోత్కూరు,మార్చి 2(వార్త వేదిక సూర్య):** మోత్కూరు పట్టణంలో ప్రతి సోమవారం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు స్థానిక ఎస్సై దొమ్మేటి నాగరాజు - ఉమారాణి దంపతుల సౌజన్యంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.



# మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బా.జ.పా నాయకులు

**మోత్కూరు, మార్చి 02 (వార్త వేదిక సూర్య):** భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు , విశ్వకర్మ యోజన రాష్ట్ర కన్వీనర్ బూర నర్సయ్య గాడ్ పుట్టినరోజు వేడుకలను భువనగిరి ఏ.కే.ప్యాలెస్ లో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ వేడుకలకు మోత్కూరు బిజెపి నాయకులు హాజరై నర్సయ్య గౌడ్ కు శాలువాతో చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బా.జ.పా.మండల అధ్యక్షులు గూదె మధుసూదన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి గుంటి సతీష్, అడ్డగూడూరు ననుబోతు సైదులు, మోత్కూరు పట్టణ మాజీ అధ్యక్షుడు పోచం సోమయ్య, నాయకులు నోములవెంకన్న, జినుకల దశరథ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాప్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

**అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును**

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

**పోలోజు శ్రీనివాసాచారి**

చైర్మన్ & ఎడిటర్.

**9985389183**




# కొబ్బరికాయల చిరు వ్యాపారులపై జరుగుతున్న దౌర్జన్యాలను నివారించాలి

### - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ డిమాండ్

**యాదాద్రిభువనగిరి,మార్చి 02(వార్త వేదిక సూర్య):** స్వర్ణ గిరి దేవాలయం సమీపంలో చిరు వ్యాపారుల సమావేశం దాసరి లక్ష్మయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు.

ఈ సందర్భంగా చిరు వ్యాపారులను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ భువనగిరి జిల్లా కేంద్రంలో స్వర్ణ గిరి దేవాలయం ప్రముఖంగా ప్రసిద్ధిగాంచినదని ప్రతి రోజు వందల సంఖ్యలో భక్తులు వస్తున్నారని ఈ దేవా లయానికి వెళ్లే దారిలో ఉపాధి లేని భువనగిరి చుట్టుపక్కల ప్రాంత నిరుపేద కుటుంబాలు కొబ్బరి కాయలతో పాటు ఇతరత్రా చిరు వ్యాపారాలు చేసుకొని వారి కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు ఇక్కడ కొంతమంది ఈ వ్యాపారులపై డబ్బులు కావాలని ఒత్తిడి తెస్తున్నారని మహిళలపై భౌతికంగా దాడులు చేస్తున్నారని ఆయన తెలిపారు.

చిరు వ్యాపారులు పలుసార్లు స్థానిక రూరల్ పోలీస్లకు ఫిర్యాదులు కూడా చేసినారని ఏశాల అశోక్ అన్నారు. చిరు వ్యాపారులపై దాడులను నివా రించాలని పోలీస్ వారికి విజ్ఞప్తి చేశారు

ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య చిరు వ్యాపారులు వల్లపు శంకరయ్య తుమ్మలపల్లి కస్తూరి వల్లపు లక్ష్మి చిందం అండాలు ఆలకుంట్ల పద్మ చింతల విజయ ఎర్ర అనసూయ గడ్డం పారిజాత తదితరులు పాల్గొన్నారు.

# ఉరివేసుకుని మైనర్ బాలిక ఆత్మహత్య

**మోత్కూరు, మార్చి 2(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో అగస్య ఆసుపత్రి భవనం పై ఓబాలిక



ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మృతిరాలు కృష్ణా జిల్లా కొడాలి గ్రామానికి చెందిన రుద్రాక్షి ( 18) అనే బాలిక గా పోలీసులు గుర్తించారు. ఆ బాలికకు ఇన్ స్టాగ్రామ్ ధ్వారా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోకి అరిగూడెం ( ఇంద్రనగర్ కాలనీ)కు చెందిన కందుకూరి మున్నాకు పరిచయం ఏర్పడి వివాహేతర సంబంధం కొనసాగించినట్లు తెలుస్తోంది.

అబ్బాయి తల్లిదండ్రులు ఒప్పుకోకపోవడంతో మున్నా అమ్మాయిని ఇక్కడికి తీసుకవచ్చి అరేగూడెం రోడ్డులో అగస్య హాస్పిటల్ పైన అద్దె రూమ్ కు కిరాయి తీసుకొని నెలరోజులుగా సహజీవనం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం ఆ బాలిక ఒంటరిగా ఉండగా ఉరి వేసుకొని ఆత్మహత్య పాల్పడింది. బాలిక ఆత్మహత్య సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.






# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను పంపిణీ వెంటనే చేపట్టాలి

### - షానుర్ బాబా డిమాండ్

**మోత్కూరు,మార్చి 02(వార్త వేదిక సూర్య):** జర్నలిస్టులకు ఇళ్ల పంపిణీ శ్రీకారం వెంటనే చేపట్టాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఎండి షానూర్ బాబా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నా డు గుండాల మండలం కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా ఉంటూ ప్రతినిత్యం సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్ల పంపిణీ జాప్యం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. చిన్న, పెద్ద పత్రికలకు తేడా మండలాలలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ ఇళ్ల పంపిణీ చేపట్టాలన్నారు.ఈ నెలలో ప్రారంభించే ఇందిరమ్మ గృహ పథకం కింద జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ గుండాల మండల అధ్యక్ష కార్యదర్శులు సూరారపు నరేష్, సుధగాని హరికృష్ణ గౌడ్, మండల నాయకులు అగడాల అంబదాస్ నేత తదితరులు పాల్గొన్నారు.

# మృతిరాలు కుటుంబానికి కేహెచ్ఆర్ పౌండేషన్ చేయూత

**ఆత్మకూర్(యం),మార్చి 2(వార్త వేదిక సూర్య):** మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం బండారు వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందారు వారి కుటుంబాన్ని గ్రామ తాజా మాజీ సర్పంచ్ గనగాని మాధవి మల్లేశం గౌడ్ పరామర్శించి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో 10000? రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగుల యయాతి రాజు యాదవ్, తాజా మాజీ ఉప సర్పంచ్ ఎర్ర శోభ వెంకట్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ



గ్రామ శాఖ అధ్యక్షులు నాగుల యాదగిరి యాదవ్, మాజీ ఉప సర్పంచ్ కోల ఐలయ్య గౌడ్, కడకంచి బీరయ్య, కోల రమేష్ గౌడ్, కన్నెబోయిన రాజు యాదవ్, ఎర్ర ఎలేందర్ రెడ్డి, కోల ముత్యం గౌడ్, తాళ్ల పెల్లి రాములు గౌడ్, కోల కృష్ణమూర్తి గౌడ్, మక్తాల శ్రీశైలం గౌడ్, మక్తల రమేష్ గౌడ్,ఎల్లబోయిన నర్సయ్య ముదిరాజ్, ఎల్లబోయిన యాదయ్య ముదిరాజ్, ఎల్లబోయిన ఎల్లయ్య ముదిరాజ్, కన్నబోయిన ఐలయ్య యాదవ్, ఇంద్రాల ఎల్లయ్య, ఏనుతల జాంగిర్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ

**మోత్కూరు, మార్చి 2(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం పొడిచేడు గ్రామానికి చెందిన గోగుల శివయ్య, లెల్లల రామ్ ప్రసాద్‌లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం మృతుల కుటుంబాలకు పేలపూడి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పేలపూడి మధు ఇరు కుటుంబాలకు 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ జిట్ట లక్ష్మయ్య, స్థానికులు ధీటి సందీప్, నెర్రె నర్సింహ్మా, కుమార్, ఎర్ర బాబు గోగుల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 02-03-2025, ఆదివారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 65,20,139/-**

**శ్రీ స్వామి వారికి 2256 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**


| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 1,12,800/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,15,400/- |
| కైంకర్యములు | - | 800/- |
| సుప్రభాతం. | - | 15,400/- |
| బ్రేక్ దర్శనం. | - | 1,13,200/- |
| వ్రతాలు | - | 1,76,600/- |
| వాహన పూజలు | - | 21,500/- |
| VIP దర్శనం | - | 6,30,000/- |
| ప్రచారశాఖ | - | 23,050/- |
| పాతగుట్ట | - | 85,870/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 3,70,000/- |
| యాదఋషి నిలయం | - | 2,00,804/- |
| సువర్ణ పుష్పార్చన | - | 64,400/- |
| శివాలయం | - | 9,400/- |
| శాశ్వత పూజలు. | - | ----- |
| పుష్కరిణి | - | 1,350/- |
| ప్రసాదవిక్రయం | - | 16,62,430/- |
| లాకర్స్ | - | 300/- |
| అన్నదానం | - | 39,015/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | Nill |
| ఇతరములు | - | 26,77,820/- |











## నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 2(వార్త వేదిక సూర్య):** శంషాబాద్ కెయల్ సిసి కన్వెన్షన్ సెంటర్ లో పాశం సురేందర్ రెడ్డి కూతురు దీక్షిత రెడ్డి-మనీష్ రెడ్డి నూతన దంపతుల వివాహ కార్యక్రమానికి, అలాగే చౌటుప్పల్ పట్టణంలోని ఎమ్ ఎస్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఉరుమడ్ల గ్రామానికి చెందిన సాగర్ల బిక్షమయ్య కుమార్తె హేమ- లక్ష్మణ్ నూతన దంపతుల వివాహ కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుదిల్ల శ్రీపాదరావు 88వ జయంతి

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 2(వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం మార్చి 2 న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 88వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర వేడుకగా నిర్వహించాలని ఆదేశించిన



మీదట నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ దుదిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిఆర్ఓ, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి మోతిలాల్,కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని దుద్దిళ్ల శ్రీపాదరావుకు నివాళులర్పించారు.

## నర్రా మోహన్ రెడ్డిని పరామర్శించిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్లగొండ జిల్లా బ్యూరో,మార్చి 2(వార్త వేదిక సూర్య):**
చిట్యాల మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్రా మోహన్ రెడ్డి అనారోగ్యం కారణంగా ఎల్



బి నగర్ కామినేని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. నేడు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి కామినేని హాస్పిటల్‌కి వెళ్లి నర్రా మోహన్ రెడ్డిని పరామర్శించారు.

## రంజాన్ సందర్భంగా తోఫా ప్యాకేజ్‌లు పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ,మార్చి 2(వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం లోనీ డిండి మండలం ఎర్రారం గ్రామపంచాయతీలో "రంజాన్ నెల ప్రారంభం" సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలకు "తోఫా" అందించిన దేవరకొండ శాసనసభ్యులు



ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండుగ ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన పండుగ అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేంకటేశ్వర రావు, దేవరకొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ యూనిస్, మహమ్మద్ అక్రమ్, మహమ్మద్ కరిముల్లా, మహమ్మద్ షఫీఉల్లా, అబ్దుల్ కబీర్, మహమ్మద్ సనవుల్లా, బొడ్డుపల్లి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవర్ధన్ రావు మరియు గ్రామ ప్రజలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# చర్లపల్లి శివారులో కల్వర్టు నిర్మాణం చేయాలి : సిపిఎం

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 2(వార్త వేదిక సూర్య):**
చర్లపల్లి లో రైతులు పొలాలకు వెళ్లే మార్గంలో కల్వర్టు నిర్మాణం, సిసి రోడ్డు వేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం 15వ వార్డు చర్లపల్లి లో ప్రజా సమస్యలపై సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలపై అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ చర్లపల్లి కి సంబంధించిన సుమారు 400 మంది రైతులు చెరువు కింద ఉన్న పొలాల దగ్గరికి వెళ్లడానికి చెరువు పక్కన కల్వర్టు నిర్మాణం చేయడం ద్వారా రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందని ఉన్నారు. వర్షాకాలంలో రోడ్డు వెంబడి జాలునీరు ప్రవహించి నడవడానికి కూడా తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. చెరువు కింద సుమారు 500 ఎకరాల పొలాలకు సంబంధించిన రైతులు ట్రాక్టర్లు



,ద్విచక్ర వాహనాలు వెళ్లడానికి రోడ్డు గుంతల మయం కావడం చెరువు పక్కన నీరు ఉండడంతో దాటడం ఇబ్బంది పడుతున్నారని అన్నారు. చెరువు పక్కన కల్వర్టు నిర్మాణం చేసి చర్లపల్లి నుండి చెరువు కట్ట వరకు సిసి రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం కల్వర్టు నిర్మాణం చేస్తామని పరిశీలించి నిర్మాణం చేయకుండా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి జోక్యం చేసుకొని సుమారు 400 మంది రైతులకు ఉపయోగపడే రోడ్డు మరియు కల్వర్టు నిర్మాణం చేయాలని లేనియెడల సిపిఎం ఆందోళన చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, దండంపల్లి సరోజ ,భూతం అరుణ ,గుండాల నరేష్, పాలాధి కార్తీక్ , గౌరిదేవి మధుసూదన్, కాసర్ల గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయండి

### ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి పిలుపు

**నల్గొండ జిల్లా బ్యూరో,మార్చి 2(వార్త వేదిక సూర్య):**
మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నల్లగొండ జిల్లాలో ఐద్వా ఆధ్వర్యంలో మండల పట్టణ కేంద్రాలలో విజయవంతం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు పోలేబోయిన వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో ఐద్వా పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలం చెందుతుందని అన్నారు. ఆర్టీసీ బస్సు మినహాయించి ఏ ఒక్కటి అమలు కావడం లేదని అన్నారు. ప్రతి మహిళకు 2500 ఇస్తామన్నా మాట ఏమైందని ప్రశ్నించారు?. కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం అన్నారని అవి నీటి మూట లేనా అని అన్నారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు దౌర్జన్యాలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యల పరిష్కారం కొరకు మార్చి నెల సర్వేలు రిలే నిరాహార దిక్షలు ధర్నాలు చేయ



నున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తున మహిళా లను కదిలిస్తామని తెలిపారు. విద్యావైద్యం అందించుటలో ప్రభుత్వాలు వెనకబడుతున్నాయని, ప్రభుత్వం దావఖనలులో సరియైన వైద్యం అందడం లేదని తెలియజేశారు. పెరుగుతున్న ధరలు మరొక పక్క నిరుద్యోగం, పనులు లేకపోవడంతో ప్రజలు దుర్భరమైన జీవితాలు అనుభవిస్తున్నారని అన్నారు. పట్టణ కేంద్రాలలో ఉపాధి పనులు కల్పించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ అభయ హస్తం భూమి లేని ప్రతి ఒక్క కుటుంబానికి ఇవ్వాలని కోరారు. పోరాటాలకు పెద్ద ఎత్తున మహిళలు కదిలి రావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు అరుణ బీబామ్మ, పూలమ్మ పాల్గొన్నారు.

# రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం చేయాలి

### పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టాలి

**నల్లగొండ జిల్లా బ్యూరో,మార్చి 2(వార్త వేదిక సూర్య):**
రైతాంగానికి కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం వర్తింపచేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ, రైతు సంఘం పట్టణ అధ్యక్షుడు పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణ, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి గుండాల నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆదివారం 15వ వార్డు చర్లపల్లి లో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా, డివైఎఫ్ఐ తదితర ప్రజాసంఘాల సభ్యత్వం చేర్పింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక



చట్టాలు తెచ్చిన సందర్భంలో రైతాంగం చేసిన పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆ పోరాట సందర్భంలో కనీస మద్దతు ధర చట్టం చేస్తామని పార్లమెంట్లో హామీ ఇచ్చి కేంద్ర ప్రభుత్వం మాట తప్పిందని అన్నారు. వెంటనే రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు వర్తింపజేసి 200 రోజులు పని దినాలు పెంచి రోజు కూలి 800 ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా 2500 ఇస్తామన్న హామీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు పెంచాలని డిమాండ్ చేశారు. మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. ప్రజా సంఘాలన్నీ ఐక్యంగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.
లిఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు పాలాధి కార్తిక్, కాసర్ల గౌతమ్ రెడ్డి గౌరిదేవి మధుసూదన్ శ్రీనివాస్ రెడ్డి లోకేష్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

### మునుగోడులో విహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో

# ముక్కు నేలకు రాసి వినూత్న నిరసన

**పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేంతవరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తమ పోరాటం కొనసాగిస్తాం.**

**వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడి**

**నల్లగొండ జిల్లా బ్యూరో,మార్చి 2(వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేంతవరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తమ పోరాటాన్ని కొనసాగిస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. ఆదివారం మునుగోడులోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వికలాంగులకు పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు రాకుండా వికలాంగుల సమాజాన్ని చిన్నచూపు చూస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనా తీరును నిరసిస్తూ సంఘం నేతలతో కలిసి ముక్కు నేలకు రాసి వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా
భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ మాట్లాడుతూ 78 ఏండ్ల స్వతంత్ర భారతదేశ చరిత్రలో సకలాంగుల పాలకుల చేత వంచించబడి అభివృద్ధికి నోచుకోని అట్టడుగున ఉన్న ఏకైక సామాజిక వర్గం వికలాంగుల సామాజిక వర్గమని ,సకలంగుల రాజకీయ నాయకులు వికలాంగులను కేవలం ఎన్నికల్లో ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వాడుకుంటూ, అడుగడుగున వికలాంగుల సంక్షేమాన్ని విస్మరిస్తూ వికలాంగుల సమస్యలపై చట్టసభల్లో మాట్లాడకపోవడంతో సకలాంగుల పాలకుల పాలనలో తమకు సంక్షేమం జరగదని గుర్తించే పంచాయతి నుంచి పార్లమెంట్ వరకు వికలాంగుల జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని, దేశంలో రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలపై రాజీలేని పోరాటాలను కొనసాగించేందుకు సిద్ధమవుతున్నామన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని ఏఐసిసి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి నేటికీ హామీనీ నెరవేర్చేందుకు ముందుకు రాకుండా తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించకుండానే ఎన్నికలకు వెళ్లేందుకు కుట్రలు చేస్తున్న నేపథ్యంలో ఆదివారం ముక్కు నేలకు రాసి మునుగోడులో తమ సంఘం నిరసన తెలిపిం దన్నారు. ఈ నిరసనను చూసి అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే పంచాయతీ ఎన్నికలు వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు రావాలని లేకుంటే పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్ సాధనకై రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై పెద్ద ఎత్తున తమ పోరాటాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు సంఘం మునుకోడు మండల అధ్యక్షులు తలారి సహదేవుడు అధ్యక్షతన జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు చిన్నపాక మత్స్యగిరి రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి మునుగోడు మండలం ఉపాధ్యక్షులు ఒంటెపాక ముత్తయ్య సంగం చండూరు మండల అధ్యక్షులు ఆకారపు వెంకన్న రేణుక అలివేలు మంగమ్మ సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో జరుగుతున్న అరాచకాలను రూపుమాపాలంటే కరాటే నేర్చుకోవాలి

### ప్రతి ఒక్కరు తమను తాను రక్షించుకోవడానికి మాస్టర్ ఆర్ట్స్ నేర్చుకోవడం ఎంతో అవసరం.

### సినీ హీరో కరాటే లెజెండ్ హన్సి డాక్టర్ సుమన్

**నల్లగొండ జిల్లా బ్యూరో,మార్చి 2(వార్త వేదిక సూర్య):**
మిర్యాలగూడలోని మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగ్ లో కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా సినీ హీరో కరాటే లెజెండ్ హన్షి డాక్టర్ సుమన్ తల్వార్ చేతుల మీదుగా విద్యార్థులకు బెల్ట్ మరియు సర్టిఫికెట్ ప్రధానోత్సవం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో జరుగుతున్న అరాచకాలను రూపుమాపాలంటే కరాటే నేర్చుకోవడం ఎంతో అవసరమని అన్నారు. ఎన్ని చట్టాలు ఉన్నా కూడా జరిగే అరాచకాలను అరికట్టలేకపోతున్నారు కావున ప్రతి ఒక్కరూ తమను తాము రక్షించుకోవడానికి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ఎంతో




అవసరమని అన్నారు. ఎల్లో బెల్ట్ సాధించిన విద్యార్థిని అభినందించారు. తదుపరి షావోలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా ఫౌండర్ & డైరెక్టర్ నాంపల్లి కనకారావు కరాటే లెజెండ్ హన్షి డాక్టర్ సుమన్ తల్వార్ ను సన్మానించారు.
కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో గుండెగోని కార్తికేయ ఎల్లో బెల్ట్ సాధించారు.

బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో ఎల్లో బెల్ట్ సాధించిన విద్యార్థిని సుమన్ షోటోఖాన్ ఫౌండర్ బూడిద సైదులు అభినందించారు.
బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో ఎల్లో బెల్ట్ సాధించిన విద్యార్థిని గుండెగోని సంపత్ మరియు గుండెగోని నందిని అభినందించారు. షావలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా ఫౌండర్ & డైరెక్టర్ బ్లాక్ బెల్ట్ 7th డాన్ ఇండియా చీఫ్ ఇన్స్ట్రక్టర్ ఇండియా సీనియర్ ఎగ్జామినర్ నాంపల్లి కనకారావు మాట్లాడుతూ ఇలాగే ప్రతిరోజు సాధన చేస్తూ బ్లాక్ బెల్ట్ వరకు చేరుకోవాలని అన్నారు. ఆత్మరక్షణకై మార్షల్ట్స్ ఎంతో అవసరమని అన్నారు. అలాగే ఎల్లో బెల్ట్ సాధించిన విద్యార్థిని అభినందించారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY







## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్

**దేవరకొండ,మార్చి 2(వార్త వేదిక సూర్య):** దేవరకొండ పట్టణంలోని సాయి రమ్య ఫంక్షన్ హాల్ నిర్వహించిన వివాహ కార్యక్రమాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ .ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ కార్యాలయంలో టీచర్స్ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ఏజెంట్ల సమావేశం

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 2(వార్త వేదిక సూర్య):**
టీచర్స్ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు రేపు జరగనున్న సందర్భంగా నల్లగొండ బిజెపి పార్టీ కార్యాలయంలో కౌంటింగ్ ఏజెంట్ల మీటింగ్ జరుగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రామచందర్ రావు, పోటీ చేసిన అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి, నూకల నరసింహారెడ్డిలు హాజరయ్యారు
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు నల్లగొండ జిల్లా కేంద్రంలోజరగబోయే టీచర్స్




ఎంఎల్ సీ ఓట్ల లెక్కింపు సందర్భంగా తగు జాగ్రత్తతో ఉండాలని ఓట్ల లెక్కింపును సునిశితంగా పరిశీలిస్తూ బిజెపి పార్టీ అభ్యర్థికి పడే ఓట్లను ఎప్పటికప్పుడు నోట్ బుక్ లలో నమోదు చేస్తూ ఏవైనా పొరపాట్లు జరుగుతే ఎన్నికల అధికారుల దృష్టికి వెంటనే తీసుకెళ్లాలంటూ పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు
ఇట్టి కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చ కార్యదర్శి గోలి మధుసూదన్ రెడ్డి గారు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా కన్వీనర్ లోకనబోయిన రమణ ముదిరాజ్, జిల్లా ప్రధానకార్యదర్శి పొతేపాక లింగస్వామి, తులసి ,పాలకూరి రవి గౌడ్,మంగిలిపల్లి కిషన్, భవాని, హరి, గుండెబోయిన శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## స్వాగత్ హెూటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, మార్చి 2(వార్త వేదిక సూర్య):** దేవరకొండ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన స్వాగత్ హెూటల్ ఆదివారం నాడు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, స్వాగత్ హెూటల్ ను ప్రారంభించి, హెూటల్ యజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే గారిని శాలువాతో సత్కరించారు.



ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వెణుధర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యునూస్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిపార్థీ రుక్మా రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, థౌఫీక్, మైనార్టీ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.








# జర్నలిస్టు రఘు మృతి బాధాకరం...

**జర్నలిస్టు రఘు కుటుంబానికి అండగా ఉంటాం.**

**జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా ఉండాలి.**

**జర్నలిస్టు రఘు చిత్రపటానికి నివాళు లర్పించిన మందకృష్ణ మాదిగ.**

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 2(వార్త వేదిక సూర్య):**
ఎలక్ట్రానిక్ మీడియా కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు జర్నలిస్టు పడిశాల రఘు మృతి తనకు ఎంతో బాధ కలిగించిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రఘు కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు ఆదివారం కోదాడ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలోని రఘు నివాసానికి వెళ్లి మాదిగ జర్నలిస్టు ఫోరం, ఎంఆర్పిఎస్ నాయకులు తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మీడియా రంగంలో సుదీర్ఘకాలం అనుభవం ఉన్న రఘు సమాజంలో మార్పునకు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం నిస్వార్ధంగా పనిచేశారని ఆయన సేవలను కొనియాడారు. రఘు కుటుంబానికి మాదిగ జర్నలిస్టు ఫోరం ఎమ్మార్పీఎస్ పక్షాన అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎం జె ఎఫ్ జిల్లా నాయకులు పిడమర్తి గాంధీ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ, ఎం జె ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, ఎం జె ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు చీమ శేఖర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు, కాంపాటి శ్రీను, గంధం యాదగిరి, గంధం పాండు, బెజవాడ శ్రావణ్, రావి స్నేహలత చౌదరి, తమలపాకుల లక్ష్మీనారాయణ, వడ్డేపల్లి కోటేష్, గుడిపాటి కనకయ్య, ఏపూరి సునీల్ రత్నాకర్, మిట్ట గడుపుల మోసయ్య, మల్లెపంగు సూరి, మొలుగూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిద్ధార్థ స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- **2000-2001 పదవ తరగతి విద్యార్థులు సుమారు 60 మంది ఒకేచోట**
- **నేటి సమాజంలో గుర్తింపు, గౌరవము ఉపాధ్యాయులవలనే వచ్చిందన్న పూర్వ విద్యార్థులు**
- **ఘనంగా ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు**
- **24 ఏండ్ల తర్వాత కలిసిన మొత్తం విద్యార్థులు**
- **చిన్ననాటి జ్ఞాపకాలు పంచుకున్న పూర్వ విద్యార్థులు**

**దేవరకొండ, మార్చి 2(వార్త వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గం నల్గొండ జిల్లా కొండ మల్లేపలి సిద్ధార్ధ హైస్కూల్లో 2000-01 సంవత్సరము పదవ తరగతి పూర్తిచేసిన పూర్వ విద్యా ర్థులు ఆదివారం స్థానిక కొండమల్లేపల్లి పట్టణంలోని కె ఆర్ కె కన్వెన్షన్ హాల్లో పూర్వ విద్యా ర్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ



విద్యార్థులు అప్పుడు వారికి విద్యను బోధించిన ఉపాధ్యాయులను శాలువాలు, గిఫ్ట్స్, మెమెంటులతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ప్రస్తుతం వారు సమాజంలో చేస్తున్న సేవలను, పనులను ఒకరికొకరు తెలియపరుచుకున్నారు. ఆరోజు వారికి ఉపాధ్యాయూలు చేసిన బోధనతోనే మేము సమాజంలో ఈరోజు ఇంత మంచి స్థానాలలో ఉన్నామని గుర్తుచేసుకుని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. 24 సంవత్సరాల తర్వాత అందరూ ఒకే స్టేజి మీద కలుసుకోవడంతో వారు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆనాడు విద్యఅందించిన ఉపాధ్యా యులు ప్రభాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, చంద్రమౌళి, చక్రధర్, రామకృష్ణ, యాదయ్య, అంజనేలు, శ్రీను, వెంకటబాబు తో పాటు పూర్వ విద్యార్థులు జనార్ధన్, రాములు, దస్రు, పోలశ్రీను, యేకుల సురేష్, ముచ్చర్ల శ్రీను, వీరబోన రామాంజనేయులు ,నాయిని అనిల్ ,సైదిరెడ్డి,బత్తుల జంగయ్య,రాజేశ్వర్ రెడ్డి,జగన్ , వింజమూరి రాజు, రఘు , జీవన్ రెడ్డి , రూపేందర్ , ప్రేమసుందర్ సపిడి శ్రీను,అరెడ్ల స్వాతి మణిపాల్ రెడ్డి ,విజయలక్ష్మి, మోర శ్రీనుహరి , రవి, సుధాకర్,షమీమ్ ,పురుషోతము ,స్వప్న, రవివర్ధన్ , శోభా, ఆంబోతు రవి , మంగులాల్, అంజి, గీత,అనిత ,శిల్ప , శ్రీలత , శ్రీనివాస్ యాదవ్ , షాహినీ, వెంకట్ రెడ్డి , అక్రమ్, రాజు నాయక్ , సందీప్ రెడ్డి గోవర్ధన్ ,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటికి కొరత లేకుండా

# అధికారులు చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి**

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 2(వార్త వేదిక సూర్య):**
ఈ వేసవిలో తాగునీటికి ఎలాంటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.ఆదివారం ఆమె చండూరు మునిసిపల్ కార్యాలయంలో చండూరు మున్సిపాలిటీ, చండూరు గ్రామీణ ప్రాంతంలో తాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు.

చండూరు మున్సిపాలిటీ తో పాటు, గ్రామపంచాయతీలలో జనాభా ఆధారంగా తాగునీటిని ఇవ్వాలని ,ఎక్కడైనా మిషన్ భగీరథ తాగునీటి వనరులు, బోర్లు చెడిపోయిన,మైనర్ రిపేర్లు ఉన్నట్లయితే గుర్తించి వాటి మరమ్మతులకు కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలని, అలాగే పైపు లైన్ లీకేజీలను అరికట్టి తాగునీర్వాల్సిందిగా ఆదేశించారు. మిషన్ భగీరథ త్రాగునీటిని కేవలం తాగేందుకు మాత్రమే వినియోగించుకోవాలని, పశువులు, ఇండ్లు, కార్లు వంటి వాటిని శుభ్రం చేసుకునేందుకు, ఇతర అవసరాలకు మిషన్ భగీరథ తాగునీటిని వాడవద్దని ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. తాగునీటి విషయంలో





అధికారులు, సిబ్బంది ఆలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులకు గురి కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం మున్సిపల్ పరిధిలో 9వ వార్డులో ఉన్న జిఎస్ఎల్ ఆర్ ను పరిశీలించారు. అలాగే ఏడవ వార్డులో నిర్మాణంలో ఉన్న ఓహెచ్ఎస్ఆర్ ను తనిఖీ చేశారు .

అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, చండూరు ఆర్డీవో శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ మునావర్ అలీ, పబ్లిక్ హెల్త్ డి ఈ మనోహర ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పూజిత, పంచాయతీరాజ్ ఈ ఈ , ఎంపీడీవో రామిరెడ్డి తదితరులు ఉన్నారు.






# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

- **షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి జీతురాజ్ తోమర్**
- **సీనియర్ బాలికల షూటింగ్ బాల్ విన్నర్ గా గోవా,రన్నర్ గా తెలంగాణ**
- **సీనియర్ బాలుర షూటింగ్ బాల్ విన్నర్గా ఏపీ,రన్నర్గా కేరళ**

**నల్గొండ టౌన్,మార్చి 02(వార్త వేదిక సూర్య):**
క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి జీతురాజ్ తోమర్ అన్నారు.ఆదివారం నల్గొండలోని ఎన్జీ కళాశాల మైదానంలో 4వ సౌత్ జోన్ షూటింగ్ బాల్ ఛాంపియన్షిప్ జూనియర్ సబ్ జూనియర్స్ బాలబాలికల క్రీడలు ముగింపులో ఆయన పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించు



కోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈ క్రీడలలో సౌత్ జోన్ నుంచి పది రాష్ట్రాల నుండి జట్లు పాల్గొనాలని, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

సీనియర్ బాలికల షూటింగ్ బాల్ విన్నర్గా గోవా, రన్నర్గా తెలంగాణ టీంలు విజయం సాధించాయి. జూనియర్ బాలికల షూటింగ్ బాల్ విన్నర్ గా విన్నర్గా కర్ణాటక, రన్నర్ గా తెలంగాణ జట్లు నిలిచాయి. సీనియర్ బాలుర షూటింగ్ బాల్ విన్నర్ గా ఏపీ, రన్నర్ గా తెలంగాణ టీంలు, జూనియర్స్ విన్నర్ ఏపీ,రన్నర్ గా కేరళ జట్టు నిలిచాయి.

ఈ కార్యక్రమంలో షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం శ్రీనివాస్,సిహెచ్ ఐలయ్య, ఓరుగంటి శ్రీనివాస్,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేస. నాగేందర్,కందికట్ల రజిత దాసు, ఐఎంఏ జోనల్ ఉపాధ్యక్షులు సిహెచ్ పుల్లారావు, గంట్ల శశిధర్ రెడ్డి క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. ఎన్ ఎల్ జీ 509 షూటింగ్ బాల్ సీనియర్ బాలికల జట్టులో రన్నర్ ఆఫ్ గా తెలంగాణ టీం సభ్యులు నిలిచారు.